మహిళలకు డ్రోన్లపై శిక్షణ



డ్రోన్ శిక్షణలో పాల్గొన్న మహిళలతో అధికారులు

ఏజీవర్సిటీ: వ్యవసాయ కార్యకలాపాలో డ్రోన్ల వినియోగం పెంచడం వల్ల సాగు ఖర్చులు, సమయం ఆదా అవుతుందని వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెంకటరమణ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని డ్రోన్ అకాడమిలో మహిళలకు ఏర్పాటు చేసిన తొలి బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం రిజిస్ట్రార్ ప్రారంభిచారు. 8 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన 22 మంది మహిళ స్వయం సహాయక బృందం సభ్యులు డ్రోన్ పైలెట్ శిక్షణకు హాజరయారు. ఈ శిక్షణలో పాల్గొంటున్న మహిళ పొదుపు సంఘాల సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకుని తమకు ఉన్న సమస్యలను నివృత్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ అకాడమి నిర్వహకులు రామ్‌గోపాల్ వర్మ, మారుత్ డ్రోన్ సహా వ్యవస్థాపకులు పెద్ది సూరజ్, డాక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు పొందడం అభినందనీయం



రాజేంద్రనగర్ ఏసీపీ, సీఐలను సన్మానించిన మహేందర్‌గౌడ్ తదితరులు

బండ్లగూడ: భారతదేశంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ అవార్డు పొందడం అభినందనీయమని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. రాజస్థాన్‌లో జరిగిన డీజీపీల సదస్సులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా రాజేంద్రనగర్ సీఐ నాగేంద్రబాబు అవార్డు పొందిన సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, సీఐలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, పాపయ్యయాదవ్, అంతారం నరేష్, సుందర్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వైఎన్నార్ గార్డెన్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శంషాబాద్: పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాల 1987–88 బ్యాచ్ ఏడోతరతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వైఎన్నార్ గార్డెన్‌లో జరిగిన ఈ సమ్మేళనంలో అప్పటి విద్యార్థులు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సత్కరించి సన్మానించి, పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు సరళ, సువర్ణ, పాషా, రజియా, ఇందిర, శశికళ, జగతి, అమృత, మైమున. పూర్వ విద్యార్థులు పి. సంజయ్‌యాదవ్, జ్ఞానేశ్వర్‌యాదవ్, రబ్బాని, శోభారాణి, వకుల, మీనా, శోభ, మోహన్, దర్శన్, రామకృష్ణ, శ్రీశైలం, రజాక్, రవికుమార్, మల్లేష్, రఘు, వీరేశం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం అందజేత



విద్యార్థులకు అల్పాహారం అందించిన మధుసూధన్‌శర్మ కుటుంబ సభ్యులు

మణికొండ: పిల్లల పుట్టిన రోజులు, శుభకార్యక్రమాల పేరుతో వేలు రూపాయలు వృధాగా ఖర్చు చేయకుండ కంటే ఆ డబ్బులు అవసరమైన వారికి ఖర్చు చేస్తే ఎంతో తృప్తి కలుగుతుందని మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ అన్నారు. బుధవారం మణికొండకు చెందిన పూజారి డాక్టర్ మండువ మధుసూధన్ శర్మ కూతురు హర్షిత పుట్టిన రోజును పురస్కరించుకుని పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు జరుగుతుండటంతో వారికి అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా 200 మంది విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో మధుసూధన్‌శర్మ భార్య అపర్ణ, కుమారుడు భరద్వాజ్‌శర్మలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠాలు బోధించిన విద్యార్థులు



తొండుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

శంషాబాద్: విద్యాశాఖ మంత్రి దగ్గరి నుంచి ఉపాధ్యాయులు, స్కూల్ అటెండర్ వరకు అన్ని పాత్రలో విద్యార్థులు జీవించారు. పాఠాలు బోధించి పంతుళ్లయ్యారు.. పట్టణంలోని తొండుపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 'సయం పాలన' దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులు, ఇతర ఉన్న ఉద్యోగులుగా రాణించిన తీరు ఔరా అనిపించింది. అనంతరం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మధుకర్ బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్‌రెడ్డి, అనంతరెడ్డి, ఉష, కల్పన, రత్నశీల, అనురాధ, పరివర్ధన్‌రెడ్డి, శ్రీశంకర్, భాస్కర్, సుదర్శన్‌రెడ్డి, భీంరెడ్డి, సుధా నీరజ, అరుణ, వనజ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్‌లోని గ్రీన్ సిటీ కాలనీలో బుధవారం రూ. 68 లక్షల అంచనా వ్యయంతో ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, డివిజన్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

2047 నాటికి వికాస్ భారత్ సాధనే లక్ష్యం



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాలలో వికాస్ భారత్ 2047 అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వికాస్ 2047 కార్యక్రమాని భారతదేశం అభివృద్ధి పథంలో నడిపించడం కోసం అవలంభించాల్సిన విధానాలతో పాటు దేశంలో మేదావులు, యువత, విద్యార్థులను అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యంలో సుస్థిరాభివృద్ధి సాధించాలని తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని యువత ప్రతిజ్ఞ చేయాలని కోరారు. వచ్చే 25 సంవత్సరాలలో భారతదేశం శాస్త్ర సాంకేతికంగా, వ్యవసాయ రంగంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సుస్థిర ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తుందని వివరించారు. ఇస్రో ఆధ్వర్యంలో ఎన్నో అద్భుతమైన విజయాలను భారత్ సాదిస్తుందని తెలిపారు. వికాస భారత్ విజన్‌ను రూపొందించడంలో విద్యావేత్తలను, విద్యార్థులను భాగస్వామ్యం చేసి 2047 నాటికి వికాస్ భారత్ అనే లక్ష్యాన్ని సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా సొంత స్టార్టప్ లను ప్రారంభించి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల చేత వికాస్ భారత్ 2024 ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

ఉద్యాన యూనివర్సిటీ భూములను ఇవ్వొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఝాన్సీ

పంజగుట్ట: గత పది సంవత్సరాల బీఆర్ఎస్ రాక్షస పాలనలో యూనివర్సిటీలు మొత్తం నిర్వీర్యమయ్యాయని ఎన్నో ఆశలతో యువత కాంగ్రెస్‌ని ఎన్నుకుంటే వీరు వచ్చిన నెలలోపే ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ, ఉద్యాన యూనివర్సిటీ భూములు హైకోర్టుకు కేటాయించడం బాధాకరమని ఏబీవీపీ రాష్ట్ర సెక్రటరీ చింతకాయల ఝాన్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... హైకోర్టు నూతన భవనం నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని ఎంతో ప్రభుత్వ స్థలం ఉండగా యూనివర్సిటీకి చెందిన స్థలాన్నే ఎందుకు కేటాయించారని ప్రశ్నించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ 100 ఎకరాల్లో హైకోర్టు నిర్మిస్తే బయోడైవర్సిటీ పార్కులో ఉన్న జీవవైవిధ్యము కోల్పోవాల్సివస్తుందని, ఇక్కడ 350కి పైగా పక్షులు, జంతువులు, 450 పైగా వృక్ష జాతులు, 80 రకాల ఔషధ చెట్లు, కేవలం హైకోర్టుకు కేటాయించిన స్థలం లోనే రెండు లక్షల చెట్లు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రతలకు, రాజేంద్రనగర్ ఉష్ణోగ్రతలకు రెండు డిగ్రీల తేడా ఉంటుందని, ఈ యూనివర్సిటీని లంగ్స్ ఆఫ్ హైదరాబాద్‌గా పిలుస్తారని గుర్తుచేశారు. ఇందులో అంతరించిపోతున్న ఐదు జాతుల్లో నాలుగు ఇక్కడే ఉన్నాయని, రెండు కోట్లమంది వ్యవసాయం చేసే వారికి నూతన వంగడాలు ఇచ్చే పరిశోధనా కేంద్రం స్థలం హైకోర్టుకు ఇవ్వడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పరిశోధనలకు ఆటంకం కలిగించి భవిష్యత్ తరాలకు అన్యాయం చెయ్యరాదని వెంటనే జీవో 55ను ప్రభుత్వం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల విద్యార్థులను ఐక్యం చేసి పెద్దెత్తున ఉద్యమిస్తామని, యూనివర్సిటీలో గుంట భూమిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమావేశంలో యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, స్టేట్ జాయింట్ సెక్రటరీ పృథ్వీ తేజ, కళ్యాణి పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు

మణికొండ: మన ప్రతి పండగకు ఒక సంస్కృతి, సాంప్రదాయం ఉందని వాటిని భావితరాలకు అందించేలా కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు పి. రూపారెడ్డి అన్నారు. బుధవారం ఆమె మణికొండ మల్లన్న దేవాలయం రోడ్డులో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండగ అనగానే మహిళలకు ముగ్గులు, పిండి వంటలే గుర్తుకు వస్తాయన్నారు. ముగ్గులను గృహాల ముందు వేసుకుంటే ఇంటికే శోభ వస్తుందన్నారు. మన పూర్వీకులు అనేక విధాలుగా ఆలోచన చేసి ఇలాంటి సాంప్రదాయాలను ప్రవేశపెట్టారని, వాటిని అలాగే కొనసాగించాలన్నారు. పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన విజయలక్ష్మి రూ. 5వేలు, రెండవ స్థానంలో నిలిచిన పావని రూ.3వేలు, మూడవ స్థానంలో నిలిచిన స్వప్నలకు రూ. 2వేల నగదు బహుమతులతో పాటు, పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక బహుమతులను మణికొండ వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు వంశీ చేతుల మీదుగా ప్రధానం చేశారు.



విజేతలకు బహుమతులను అందించిన వంశీ

విజేతలకు బహుమతుల అందజేత

మైలార్‌దేవ్‌పల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తెలంగాణలో ముగ్గుల పోటీలకు మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడలో లావణ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ముగ్గులు వేయడంతో మహిళలలో సృజనాత్మకతను పెంపొందుతున్నదని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు టీ. ప్రేమ్‌గౌడ్ , అడికె అర్జున్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

వివేకానంద జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలు



స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఇన్‌స్పెక్టర్, నాయకులు

రాజేంద్రనగర్: స్వామి వివేకనంద జయంతి, అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మైదానంలో ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 9 స్కూళ్లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టాస్ వేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆసక్తి గల రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, రాష్ట్ర యువ మోర్చా నాయకుడు బొక్క బాల్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జి. బాబురావు, బి. బాలకృష్ణ, పి. రవీందర్, ఇ. వేణుగోపాల్, ఎస్.స్వామి, ఎం. భాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మణికొండ: నార్సింగి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బృంధావన్ కాలనీ, శ్రీనగర్ కాలనీల ఫీడర్‌ల పరిధిలో కేబుల్ వైరింగ్ పనులు జరుగుతున్నందున గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ సందీప్‌రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ ఇంచార్జిని కలిసిన అధ్యక్షుడు జితేందర్



మణికొండ: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షిని మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు జితేందర్ బుధవారం గాంధీభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కె. నరేందర్‌ముదిరాజ్ గెలుపుకు చేసిన కృషిని వివరించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకే లీడింగ్ వచ్చిందని వివరించామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్, కార్యదర్శి వేణు, నాయకులు రాబిన్‌రెడ్డిలను కలిసి పార్టీ పరిస్థితిని వివరించినట్టు ఆయన పేర్కొన్నారు.

వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్

అత్తాపూర్: అత్తాపూర్ డివిజన్‌లో బుధవారం డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిల్లర్ నంబర్ 172 సమీపంలో హరినాథ్ రెడ్డి కాలనీ బస్తీవాసులకు పార్కులో సేద తీరడానికి రూ.13 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్, ప్రహరీ గోడ తదితర పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరిసింహామూర్తి, బీజేపీ నాయకులు జిల్లా కార్యదర్శి ఎం. కొమురయ్య, రాచూరి రాజశేఖర్, కాడెం సుధాకర్, బీట్కూరి సిద్దేశ్వర, ఎల్. వెంకటేశ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, బస్తీవాసులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వాలి



సెక్రటేరియట్ కాలనీలో పర్యటించిన మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలో నీటి కనెక్షన్ లేని ప్రతి ఇంటికి అవసరమైన మేరకు పైప్‌లైన్‌లు వేసి తాగునీటి కనెక్షన్‌లు ఇవ్వాలని మణికొండ మున్సిపల్ చైర్మన్ కె. నరేందర్‌ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు సెక్రటేరియట్ కాలనీలో ఇంటింటికి తిరిగి నీటి కనెక్షన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రతి కాలనీలో అవసరమైన మేర పైప్‌లైన్లు వేసినా నీటి కనెక్షన్‌లు ఇవ్వటంలో జలమండలి అధికారులు విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా వెంటనే నీటి కనెక్షన్‌లు లేని ప్రతి గృహాన్ని గుర్తించి వెంటనే కనెక్షన్ ఇవ్వాలన్నారు. పైప్‌లైన్‌లు అవసరం ఉన్న కాలనీలు,వీదులను గుర్తించి తన దృష్టికి తెస్తే అవసరమైన నిధులను సమకూరుస్తామన్నారు. దాంతో కాలనీవాసులందరూ నీటి సమస్య ఇకనైనా పరిష్కారం అవుతుందని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ దివ్యజ్యోతి, ఏఈ సాయిమౌనిక,కో ఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్, నాయకులు మల్యాద్రి నాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టు ఉద్యోగి ఆత్మహత్య

శంషాబాద్: ఎయిర్‌పోర్టులో పనిచేస్తున్న ఓ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణంలోని మధురానగర్ కాలనీలో సంతోషిమాత ఆలయ సమీప భవనంలో ఎయిర్‌పోర్టులో డిపార్చర్ కేంద్రంలో పని చేస్తున్న రాహుల్ (32) తన దుస్తువులతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి సహచరుడు గదిలో లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఫిర్యాదు అందకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాముని అక్షింతలు ప్రతి ఇంట్లో ఉండాలి



అక్షింతలతో ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి, తదితరులు

మణికొండ: దశబ్దాల ఆటంకాలను తొలగించుకుని దేశంలో ఏ దేవాలయం లేని విధంగా అధునాతనంగా తన దేవాలయాన్ని తన జన్మస్థానం రోజున అయోధ్యలో తిరిగి నిర్మించుకుంటున్న శ్రీరాముని అక్షింతలు ప్రతి ఇంట్లో ఉండటం ఎంతో శుభసూచకమని ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారఖ్ మలిపెద్ది శంకర్‌గుప్తా అన్నారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ, ఔటర్‌రింగ్ రోడ్డు పక్కన ఉన్న అశోకా లివియానా గేటెడ్ కమ్యూనిటీలో ఆయన ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జీవితాలకే ఆదర్శమూర్తి అయిన శ్రీరాముని జన్మస్థానం అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ప్రతి ఒక్కరు తీసుకుని శుభాకార్యాలప్పుడు ఆశీర్వచనానికి ఉపయోగించికోవాలన్నారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని, ఆ రోజు ప్రతి ఇంట్లో ఐదు దీపాలను వెలిగించాలన్నారు. అక్షింతలను నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డి ముందుగా కమ్యూనిటీలోని వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి ర్యాలీ నిర్వహించిన అనంతరం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు జైపాల్‌రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకుడు విశ్వనాథ్, గేటెడ్ కమ్యూనిటీ కార్యవర్గ సభ్యులు శ్రీధర్, రఘు, శ్రీలత, శశికళ, సభ్యులు మధుసూధన్‌రెడ్డి, లింగారెడ్డి, రవిగుప్తా, చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అర్జీల డేటా ఎంట్రీ



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఉప కమిషనర్

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజాపాలన ఆరు హామీల దరఖాస్తుల డెటా ఎంట్రీ కొనసాగుతుంది. రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి, సులేమాన్‌నగర్, శాస్త్రిపురం డివిజన్లకు చెందిన మొత్తం 1,13,524 దరఖాస్తులను అధికారులు ఆయా కౌంటర్ల నుంచి స్వీకరించారు. ఈ దరఖాస్తుల్లోని పూర్తి వివరాలను డేటా ఎంట్రీ ద్వారా నిక్షిప్తం చేస్తున్నారు. ఇందుకోసం రాజేంద్రనగర్ సర్కిల్‌తో పాటు ఆయా వార్డు కార్యాలయంలో సిబ్బందిని నియమించారు. మొత్తం 180 మంది సిబ్బంది ప్రస్తుతం ప్రతిరోజు డేటా ఎంట్రీలో పాల్గొంటున్నారు. బుధవారం సాయంత్రానికి 25 వేల దరఖాస్తులను పూర్తి చేశారు. ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఉప కమిషనర్ రవి కుమార్ అన్నారు. ప్రభుత్వం ఈ నెల 17వ తేదీ వరకు డేటా ఎంట్రీ పనులను పూర్తి చేయాలని ఆదేశించడంతో అందుకు అనుగుణంగా పనులను చేపడుతున్నామన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



పుప్పాలగూడ అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ: ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత కలిగి ఉంటే మానసికంగా ప్రశాంతంగా ఉండటంతో పాటు సమాజంలో ఉత్తమంగా జీవిస్తారని ఎమ్మెల్యే టి. ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ హనుమాన్, పోచమ్మ దేవాలయం ఆవరణలో మహేష్‌గౌడ్ నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నిష్ట, నియమాలతో చేసే అయ్యప్ప మాలాధారణ, పడి పూజలతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ వసంతరావు, గురుస్వాములు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మాణిక్యం, విఠల్, లక్ష్మీశ్రీ, శివగంగ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం



శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

శంషాబాద్ రూరల్: శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనాథ్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చంద్రశేఖర్, లక్ష్మయ్య, మాజీ సర్పంచు సిద్ధేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోటేశ్వర్‌గౌడ్, ఉపసర్పంచు సురేష్‌నాయక్, మహేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మొదటి స్థానంలో రాజేంద్రనగర్ పీఎస్



రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబును సన్మానిస్తున్న నాయకులు

రాజేంద్రనగర్: దేశంలోనే రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌ను నంబర్ వన్ పోలీస్‌స్టేషన్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులను ఇన్‌స్పెక్టర్ నాగేంద్రబాబును అందించడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఇన్‌స్పెక్టర్‌ను కలిసి అభినందించి ఘనంగా సన్మానిస్తున్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం తెలంగాణ జాగృతి కన్వీనర్ రగడపల్లి శ్రావణ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అజయ్ బాబు ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి రానున్న రోజుల్లో రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌కు మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇన్‌చార్జిగా నియమితులైన ఏవీఎన్ రెడ్డి



ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డిని సన్మానిస్తున్న మల్లారెడ్డి తదితరులు

అత్తాపూర్: చేవేళ్ల పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జిగా తెలంగాణ రాష్ట్ర పార్టీ నియమించిన ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డిని బుధవారం చేవేళ్ల పార్లమెంటు కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు సీటును బీజేపీని గెలిపించాలని దానికి అనుగుణంగా వ్యూహరచన చేయాల్సిందిగా సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందిస్తూ మల్లారెడ్డి సూచనలను సాదరంగా ఆహ్వానించడం శుభసూచికమన్నారు. కె. సోల్కర్ రెడ్డి, జయానంద్ రెడ్డి, జె. రవి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.